# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**48-ఎమ్మాయి మార్గములో**

(ON THE ROAD TO EMMAUS)



సమర్పించినవారు

48-ఎమ్మాయి మార్గములో

(ON THE ROAD TO EMMAUS)



# 48 - ఎమ్మాయి మార్గములో

## (ON THE ROAD TO EMMAUS)

యేసు సమాధిలోనుండి లేచిబయటకు వచ్చిన దినమున, యెరూషలేమునకు కొద్ది దూరములో ఉన్న ఎమ్మాయి అన చిన్న గ్రామమునకు వెళ్ళు మార్గములో ఇద్దరు మనుష్యులు వేగంగా వెళ్తున్నారు. యేసు అక్కడకు వచ్చి వారితో కలసి నడువసాగెను. అయితే వారు యేసును గుర్తించలేదు. అప్పుడు యేసు "మీరు ఒకరితో నొకరు చెప్పుకొనుచున్న మాటలేమిటి?" అని వారితో అనెను. అందుకు వారు, "యేసు చనిపోయి పాతిపెట్టబడిన సంగతిని గూర్చి నీవు వినలేదా? ఆయనను నమ్మిన మాలాంటి వారికి ఇది చాలా విచారకరమైన సమయము. ఆయన మమ్మును రక్షించునని ఆయన మీద ఎంతో గొప్ప ఆశలు పెట్టుకొనియున్నాము. కాని ఆయన చనిపోయి ఇప్పటికి మూడు దినములాయెను. కాని ఈఉదయం కొంతమంది స్త్రీలు మాకు ఒక ఆశ్చర్యకరమైన సంగతి చెప్పారు. ఆయన సమాధియొద్ద దేవదూతలను చూశారట! కాని యేసును మాత్రము వారు చూడలేదట," అనిరి. అందుకు యేసు, "అవివేకులారా, మీరెందుకు బైబిలు వాక్యమును నమ్మరు? రక్షకుడు మీకొరకు శ్రమపడి, చనిపోయి, తిరిగి లేచునని వాక్యము తెలియజేయుచున్నదిగదా!" అనెను. తరువాత ఆయన లేఖనములను వారికి వివరించెను.

అప్పుడు చాలా ప్రొద్దుగ్రుంకినందున ఆరాత్రి ఉండుమని వారాయనను బలవంతము చేసిరి. కనుక ఆయన వారితోకూడా లోనికి వెళ్ళి బల్లయొద్దకూర్చుండెను. అప్పుడు ఆయన ఒక రొట్టెను పట్టుకొని స్తోత్రము చేసి దానిని విరిచి వారికిచ్చెను. ఆహా! అప్పుడు వారు గుర్తించిరి. వారు యేసును గుర్తుపట్టగా ఆయన అదృశ్యుడాయెను.

అప్పుడు వారు, "ఆయన త్రోవలో మనతో మాట్లాడుచుండగా మరియు మనతో ఆయన దేవుని వాక్యమును వివరించుచుండగా, మన హృదయములు ఎంతో సంతోషముగా ఉండలేదా?" అనుకొనిరి. ఆ ఆదివారపు సాయంకాలము వారి జీవితాలలో ఎంతో అత్యద్భుతమైనదిగా నిలిచినది. వారి రక్షకుడు మరల సజీవుడని ఇప్పుడు వారికి తెలిసినది.

ప్రార్థన

యేసు సజీవుడని నేను ఎరుగుదును, ఎందుకనగా బైబిల్ నాకు చెప్పుచున్నది. చిన్నబిడ్డలందరు ఆయనకు చెందినవారు, వారు బలహీనులైనా ఆయన బలవంతుడు. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 14:19

"నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు."

బైబిల్ లోని జీవులు

# ఆవులు



ఆవులు ఒకదానికొకటి సహవాసము గలిగి గుంపులుగా కలసి జీవించుచు తిరుగుచుండును. ఎందుకనగా అది వాటికి ఎంతో భద్రతను కలుగచేయుచుండును. అవి పచ్చగడ్డిని కొనుగొని దానిని తినుట కొరకు చాలా దూరము ప్రయాణము చేయుచుండును.

ఈ కథలోని మనుష్యులు కూడా దూర ప్రయాణములు చేయునప్పుడు భద్రత కొరకు కలసి ప్రయాణము చేయుచు ఒకరితో నొకరు మరియు ఇతరులతో కలసి సంభాషించుచు ప్రయాణము చేయుచుందురు.

# కీర్తనలు 34:1-9

1 నేను యెహోవాను ఎల్లప్పుడూ స్తుతిస్తాను.
ఆయన స్తుతి ఎల్లప్పుడూ నా పెదాల మీద
ఉంటుంది.
2 దీన జనులారా, విని సంతోషించండి నా ఆత్మ
యెహోవాను గూర్చి ఘనంగా కీర్తిస్తుంది.
3 యెహోవా మహాత్మ్యం గూర్చి నాతో పాటు
చెప్పండి. మనం ఆయన నామాన్ని కీర్తిద్దాం.
4 సహాయం కోసం నేను దేవుణ్ణి ఆశ్రయించాను.
ఆయన విన్నాడు. నేను భయపడే వాటన్నింటి
నుండి ఆయన నన్ను రక్షించాడు.
5 సహాయం కోసం దేవుని తట్టు చూడండి. మీరు
స్వీకరించబడుతారు. సిగ్గుపడవద్దు.
6 ఈ దీనుడు సహాయంకోసం యెహోవాను వేడు
కొన్నాడు. యెహోవా నా మొర విన్నాడు. నా
కష్టాలన్నింటినుండి ఆయన నన్ను రక్షించాడు.
7 యెహోవానువెంబడించే ప్రజల చుట్టూ ఆయన
దూత కాపలివుంటాడు. ఆ ప్రజలను యెహోవా
దూత కాపాడి, వారికి బలాన్ని ఇస్తాడు.
8 యెహోవా ఎంత మంచివాడో రుచిచూచి తెలుసు
కోండి. యెహోవా మీద ఆధారపడే వ్యక్తి ధన్యుడు.
9 యెహోవా పవిత్ర జనులు ఆయనను ఆరాధిం
చాలి. ఆయన్ని అనుసరించే వారికి సురక్షిత స్థలం
మరేదీలేదు.

Translated by CLCI Bible College - Nidubrolu